క్లుప్తంగా

గడువు ముగిసిన కూల్‌డ్రింక్స్ విక్రయాలు



నల్లబెల్లి : గడువు తేదీ దాటిన కూల్‌డ్రింక్స్ అమ్మకాలు మండలంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేసి తాగిన వారు అస్వస్థతకు గురవుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఓ వ్యక్తి కూల్‌డ్రింక్స్ ఏజెన్సీ నిర్వహిస్తున్నాడు. సదరు వ్యక్తి గడువు తేదీ దాటిన కూల్‌డ్రింక్స్ బాటిళ్లను కిరాణా షాపులకు అంటగడుతున్నాడు. ఈ క్రమంలో కూల్‌డ్రింక్స్ బాటిళ్లలో నాచు పురుగుల తయారయ్యాయి. వీటిని తాగిన పిల్లలు గురువారం వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో విషయం బయటికి వచ్చింది. కాగా, ఈవిషయంపై షాపు నిర్వాహకులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పుతున్నారని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గడువు తేదీ దాటిన కూల్‌డ్రింక్స్ అమ్మకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సన్మానం



పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావును కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ గురువారం సన్మానించారు. తొలుత రవీందర్‌రావుకు పూలబొకే అందజేసి ఆర్నెళ్లపాటు పదవీ కాలం పొడిగింపు నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రుత్విక్‌రెడ్డి, మహ్మద్ అలీ, జన్ను కనకయ్య, సైదులు, భద్రినాయక్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్సీగా గెలిపించండి’

చెన్నారావుపేట : వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుందర్ రాజ్ యాదవ్‌ను గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ద్యాగల శ్రీనివాస్ కోరారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ, సిద్దార్థ హైస్కూళ్ల ఉపాధ్యాయులను కలిసి గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్‌ను గెలిపించాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ సుందర్ రాజ్ గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట ఇన్‌చార్జ్ చెన్నూరి రవి, నాయకులు వీరస్వామి, బండి విజయ, ముంజ లక్ష్మి, రంజిత్, శ్యామ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నర్సంపేట : మండలంలోని బాంజీపేటలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు భానోతు లక్ష్మణ్ నాయక్, గౌరవ అధ్యక్షుడు గంధం జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీమగాని మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అజ్మీర రాజన్న, గోపు కుమారస్వామి, కార్యదర్శిగా పిండి కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా ఆరెల్లి అశోక్, కోశాధికారిగా కట్ల మోహన్‌రెడ్డి, సభ్యులుగా అజ్మీర అనిల్, వేల్పుల ప్రవీణ్, బీమగాని సాంబయ్య, కొయ్యల నవీన్, సతీశ్, బాషబోయిన శ్రీను, వీరాచారి, పిట్టల రాజన్న, గొర్రె భిక్షపతి, మల్లయ్య, బొంత శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

ఆర్ఎంపీ, పీఎంపీల కార్యవర్గం..

దుగ్గొండి : మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం మండల కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పాలడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మరబోయిన రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా మోటపోతుల కృష్ణ, కోశాధికారిగా పాలడుగుల జీవన్, కార్యవర్గ సభ్యులుగా బూర ప్రకాశ్, కొత్తపల్లి లింగమూర్తి, చెట్టి రాజు, తడుక వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదార్లుగా కూచన రమేశ్, గుండెబోయిన కుమారస్వామి, పాగాకు రమేశ్, శ్రీరామోజు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి : పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్లబెల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు స్థానిక తహసీల్దార్ కృష్ణకు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు చాంద్ పాషా, సాంబయ్య, బండారి భాస్కర్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని బీరప్ప ఆలయంలో శ్రీమహంకాళి బీరప్ప నందీశ్వర సింహ వాహన పోతురాజు భోగన్న నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈనెల 22 (శనివారం) నుంచి వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈనెల 22,23వ తేదీల్లో వేదపండితులు శివకిరణ్ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమాలు, అన్నదానాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

‘గృహజ్యోతి’కి ఎదురుచూపులు

జిల్లాలో కొత్తగా 1588 కనెక్షన్లు మంజూరు | **జీరో బిల్లు వర్తింపజేయాలని వినతి**



ఈ ఫొటోలో కనిపిస్తున్నది మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన లడే శ్యాంకుమార్. ఐదు నెలల క్రితం ప్రభుత్వం రూ.900కే మీటర్లు ఇస్తామని చెప్పడంతో డీడీ తీశాడు. విద్యుత్ సిబ్బంది మూడు రోజుల్లోనే మీటరు బిగించారు. ఐదు నెలలుగా బిల్లు చెల్లిస్తూనే ఉన్నాడు. నెలరోజుల్లో గృహజ్యోతి పథకానికి అనుసంధానం చేస్తామని చెప్పినా నేటికీ పురోగతి లేదు. ఇది ఒక్క శ్యాంకుమార్ సమస్య కాదు.. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఈ సమస్య ఎదుర్కొంటున్నారు.

దుగ్గొండి: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తోంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉపయోగించిన వారికి జీరో బిల్లులు ఇస్తున్నారు. ఒక రేషన్‌కార్డు దారుడికి ఎన్ని మీటర్లు ఉన్నా ఒక మీటరుకే జీరో బిల్లు వర్తిస్తుంది. ఇలా జిల్లా వ్యాప్తంగా 1,37,650 గృహ సర్వీసులు ఉండగా 200 యునిట్లకు పైబడి వినియోగిస్తున్న కనెక్షన్లు 1,597 ఉన్నాయి. 1,36,053 కనెక్షన్లకు ఉచిత విద్యుత్ అందుతోంది.



ప్రత్యేక రాయితీ కింద నూతన మీటర్లు..

రేషన్‌కార్డులు ఉండి మీటర్లు లేని వారికి, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న వారి కోసం గత అక్టోబర్ నెలలో రాయితీపై కనెక్షన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. రూ.900కే కనెక్షన్ మంజూరు చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా 1,588 మంది ప్రజలు కనెక్షన్లు తీసుకున్నారు. నూతన కనెక్షన్లను నెల రోజుల్లో గృహజ్యోతి పరిధిలోకి తీసుకొస్తామని అధికారులు చెప్పినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఐదు నెలలు లబ్ధిదారులు బిల్లులు చెల్లిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి నూతన మీటర్లు తీసుకున్న వారికి గృహజ్యోతి పథకం వర్తింపజేసి జీరో బిల్లు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతోపాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి రాయితీపై మీటరు కనెక్షన్లు మంజూరుచేసింది. చాలా మంది పేదలు డీడీలు తీసి మీటర్లు తీసుకున్నారు. తమకు జీరో బిల్లు రావడం లేదని నిత్యం కార్యాలయానికి వినియోగదారులు వచ్చి అడుగుతున్నారు. వారి సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కనెక్షన్లను గృహజ్యోతి పరిధిలోకి తీసుకొస్తాం.

- రామ్మూర్తి, ట్రాన్స్‌కో ఏఈ

పన్నుల వసూలులో నిర్లక్ష్యం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్



బావిని పరిశీలిస్తున్న ఏఈ రాజేశ్

నర్సంపేట : పన్నుల వసూలులో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మున్సిపల్ మేనేజర్ సంపత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణ పరిధిలో ఇంటి, నీటి, ఇతర పన్నులతోపాటు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను నూరు శాతం వసూలు చేయాలని ఆదేశించారు. వాపారస్తులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. ఈ విషయమై వ్యాపారస్తులకు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు అవగాహన కల్పించాలని తెలిపారు. పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ విషయాల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మంచినీటి బావుల పరిశీలన

మున్సిపాల్టీ పరిధిలోని మంచినీటి బావులను, పైపులైన్లను, చేతిపంపులను మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్ తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్, వర్క్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, లీకేజీ సిబ్బందికి సూచనలు చేశారు. వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రైమరీ స్కూల్‌లో ఎంఈఓ తనిఖీ

● ఉపాధ్యాయుడి గైర్హాజరుపై అసహనం..!

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని దబ్బీరుపేట ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను ఎంఈఓ శ్రీదేవి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాని విషయాన్ని గుర్తించి ఆమె అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సదరు ఉపాధ్యాయుడు తరచూ విధులకు గైర్హాజరవుతున్నట్టు ఆరోపణలుండగా ఈనెల 17 నుంచి మళ్లీ మూడ్రోజులపాటు సెలవు పెట్టి గురువారం సైతం స్కూల్‌కు హాజరు కాని విషయం తెలియడంతోనే ఎంఈఓ తనిఖీ చేసినట్టు సమాచారం. కాగా సదరు ఉపాధ్యాయుడిని ఎంఈఓ సెలవు ఎక్స్‌టెన్షన్ చేసుకోవాలని సూచించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గత, ప్రస్తుత నెలలో అధికారులు వేర్వేరుగా తనిఖీలు నిర్వహించిన సమయంలోనూ సదరు ఉపాధ్యాయుడు విధుల్లో లేడని, అతడి నిర్లక్ష్యంపై పలుమార్లు ఫిర్యాదులు అందినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోయినా వేతనం పూర్తిగా తీసుకుంటాడన్న వ్యాఖ్యలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పరీక్షల సమయంలో విధులకు హాజరు కావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

‘తలనీలాల మాయం’పై చర్యలు తీసుకోవాలి

● సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ సయ్యద్ యాకూబ్ షా వలీ బాబా దర్గాలో తలనీలాలు మాయం ఘటనలో నిందితులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మాదాసి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నారం దర్గా ఆవరణలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు ఆదాయానికి గండికొట్టేలా తలనీలాలను మాయం చేస్తూ లక్షలాది రూపాయలు దండుకున్న ఘటన వెలుగులోకి వచ్చి రోజులు గడుస్తున్నా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్న సందర్భాల్లో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి నిందితులపై చర్యలు తీసుకుని ప్రజలకు భరోసా కల్పించాల్సి ఉంటుందని చెప్పారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాడేటి దయాకర్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం



నర్సంపేట : పట్టణానికి చెందిన మంద రవి గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల కోసం అతడి పదో తరగతి నాటి మిత్రులు ఎస్ఎస్‌సీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.33,500 సాయం అందజేశారు. తొలుత రవి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ చైర్మన్ నాగార్జున, కార్యదర్శి గూడూరు సందీప్, కోశాధికారి హరీశ్, సభ్యులు రాజు, జగదీశ్, రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేశ్, దండు వెంకన్న, అశోక్, కార్తీక్, కృష్ణ, కపిల్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేటలో..



దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటకు చెందిన కత్తి మౌనికకు కూతురు రిషిత ఇటీవల మృతి చెందిన క్రమంలో ఆమె పదో తరగతి నాటి మిత్రులు గురువారం రూ.15 వేల నగదుతోపాటు రూ.2500 విలువైన నిత్యావసర సరుకులు సాయంగా అందజేశారు. తొలుత మౌనికను పరామర్శించారు. కార్యక్రమంలో రాజన్, శ్రీకాంత్, శ్రీధర్, రాజు, క్రాంతి, వేమన్, తిరుపతి, అనిల్, అజయ్, వినయ్, సుమన్, శ్రావణ్, సతీశ్, రాజేశ్, రమ్య, మాధవి, గౌతమి, స్రవంతి, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన దుబ్బరి రేణుక అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ గురువారం రూ.5 వేల సాయం అందించింది. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి డబ్బు పంపించగా ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ప్రతినిధుల కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా..

రేణుక మృతి చెందిన నేపథ్యంలో అనాథగా మారిన ఆమె కూతురు రచనకు అండగా ఉంటానని మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. తొలుత ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రచనను చదివిస్తానని, అత్తారింటికి పంపే వరకు ఖర్చు బాధ్యత తనదేనని చెప్పారు.

పరీక్షలపై భయం వీడాలి

ఖిలా వరంగల్ : పదో తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ఆత్మవిశ్వాసంతో రాయాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి సూచించారు. వరంగల్ శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నరేంద్రస్వామి అధ్యక్షతన పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు గురువారం మోటివేషనల్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ గోపీ మాట్లాడారు. పరీక్ష పత్రం పూర్తిగా చదివిన తర్వాత తెలిసిన ప్రశ్నలకు ముందుగా జవాబులు రాయాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



నర్సంపేట : నర్సంపేట డివిజన్ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో నేత్ర వైద్య విభాగాధిపతి (హెచ్ఓడీ) డాక్టర్ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమ్ (ఆర్‌బీఎస్‌కే) బృందాలు గతేడాది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి 300 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించాయి. ఈ క్రమంలోనే వారికి కళ్లద్దాలు అందించే దిశగా వైద్యనిపుణులు తాజాగా కంప్యూటర్ (ఏఆర్) పరీక్ష చేశారు. ఇప్పటివరకు 140 మందికి కంటి పరీక్షలు చేసినట్టు వైద్యులు తెలిపారు. త్వరలోనే విద్యార్థులకు కళ్లద్దాలు అందించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవిప్రకాశ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజేందర్, వైద్యులు డాక్టర్ శివశ్రీ, ఆర్‌బీఎస్‌కే వైద్యులు రవీందర్, స్వర్ణలత, భవిత, తదితరులు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లు యజమాని రిమాండ్

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ గొర్రెకుంట ప్రగతి పారిశ్రామిక ప్రాంతంలోని కావేరి కాటన్ జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లు యజమాని కోమలి మల్లికార్జున్‌ను కోర్టు ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ ఎ.మహేందర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కావేరి మిల్లులో మాచర్ల ప్రకాశం పనిచేస్తున్నాడు. ప్రెస్సింగ్ మిషన్ సరిగా పనిచేయడం లేదని చెబుతున్నా వినకుండా మల్లికార్జున్ అతడితో బలవంతంగా పనిచేయించాడు. 2015 ఏప్రిల్ 27న ప్రకాశం ఎడమ చేతి నాలుగు వేళ్లు ప్రెస్సింగ్ మిషన్‌లో పడి తెగిపోయాయి. ఈ విషయమై గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మల్లికార్జున్ కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతుండగా వరంగల్ కోర్టు అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. గురువారం గీసుకొండ పోలీసులు మల్లికార్జున్‌ను కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అన్నదానం



సంగెం : మండలంలోని బీకోజీనాయక్‌తండా శివారు సపావట్‌తండాలోని సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తొలుత ప్రముఖ వైద్యుడు భీంసాగర్ తండా వాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, కిషన్, మోహన్, శ్రీనివాస్, గుగులోత్ దీప్లా, ఖిమా, వీరన్న, అనిల్, సొసైటీ చైర్మన్ కుమారస్వామి నాయకులు జనగాం రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ

ఖిలా వరంగల్ : మధ్యకోట ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కె.శైలేంద్రకుమార్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు గురువారం మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి దేవునూరి ఆనంద్, ఉపాధ్యాయులు వెంకటరమణ, కిరణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో యూత్ పాత్ర కీలకం

● రూరల్ జిల్లా అధ్యక్షుడు పరమేశ్

వరంగల్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగానిదే కీలకపాత్ర అని యువ అగ్రనేతలు దిశానిర్దేశం చేసినట్లు వరంగల్ రూరల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేశ్ పటేల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి నేతృత్వంలో ఇటీవల ఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గాల అధ్యక్షులకు ఈనెల 16నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఒక రిసార్ట్‌లో జరిగిన శిక్షణ తరగతులకు సోనియా కుటీరం యువక్రాంతి బునియాది హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సురబీ దివేది, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, తీసుకున్నట్లు వివరించారు.

సామాజిక న్యాయంతోనే సంక్షేమం



వర్ధన్నపేట : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీలత



రాయపర్తి : మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శిరీష

● ఎంజేపీ గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత

వర్ధన్నపేట : సామాజిక న్యాయంతోనే మానవ హక్కుల పరిరక్షణతోపాటు ప్రజాసంక్షేమం సాధ్యమని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ తిరునహరి శ్రీలత తెలిపారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం నిర్వాహకుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడారు. సామాజిక న్యాయం గురించి విద్యార్థి దశలోనే అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని సూచించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ మౌనిక, సిబ్బంది శ్రీనివాస్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో ఆరోగ్యానికి నష్టం

రాయపర్తి : బాల్యవివాహాలతో ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుందని యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ ఎస్సై ఫిలిప్ రాజు, షేర్ ఎన్జీఓ కోఆర్డినేటర్ శిరీష తెలిపారు. స్థానిక తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బాలికలకు వివాహం జరిపిస్తే లక్ష రూపాయల జరిమానాతోపాటు రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, షేర్ సంస్థ ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి : మాట్లాడుతున్న ఎస్సై గోవర్ధన్

హక్కులపై అవగాహన అవసరం

నల్లబెల్లి : విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన అవసరమని ఎస్సై గోవర్ధన్ అన్నారు. స్థానిక కేజీబీవీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఆపత్కాలంలో 1098, 100 నంబర్లను వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో స్కూల్/కాలేజ్ స్పెషల్ ఆఫీసర్ సునీత, ఐసీడీఎస్ క్లస్టర్ సూపర్‌వైజర్ అరుణ, జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ ప్రతినిధులు శిరీష, ప్రశాంతి, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

● నెక్కొండ సీఐ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

చెన్నారావుపేట : సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని నెక్కొండ సీఐ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కోనాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. నేరాల నివారణ దిశగా పోలీసు శాఖ పకడ్బందీగా చర్యలు చేపడుతోందని తెలిపారు. అయినా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయని చెప్పారు. నేరగాళ్లను గుర్తించడంతోపాటు ప్రజలకు రక్షణ కల్పించేలా సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయని వివరించారు. సీసీ కెమెరాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు, ప్రముఖులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు పెట్టించుకోవాలని చెప్పారు. గ్రామాల్లోనూ ముఖ్యకూడళ్లలో, రహదారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సై రాజేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

● పశు వైద్యాధికారి రాజు



పశువుకు వైద్యం అందిస్తున్న డాక్టర్ రాజు

పర్వతగిరి : పాడి రైతులు పశు వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి రాజు కోరారు. మండలంలోని మూడెత్తులతండాలో జిల్లా పశు గణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పశువులకు వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం పశువులను రోగాల బారి నుంచి రక్షించుకునేలా పాడి రైతుల కోసం వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. శిబిరాలకు పశువులను తీసుకొచ్చి పరీక్షలు, చికిత్స చేయించాలని సూచించారు. ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెమన్ అందుబాటులో ఉందన్నారు. రైతులు సెక్స్ సార్టెడ్ సెమన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కరిమిళ్ల రఘువీర్, గోపాలమిత్రలు తాటికాయల ఉపేందర్, పి.వెంకటేశ్వర్లు, బి.లక్ష్మయ్య, డి.కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

● ఎస్సై చందర్, ఆర్ఐ ఆసిఫ్



ఆకేరు వాగును సందర్శిస్తున్న ఎస్సై, ఆర్ఐ

వర్ధన్నపేట : ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చందర్, ఆర్ఐ ఆసిఫ్ తెలిపారు. కొత్తపల్లి, ఇల్లంద, ల్యాబర్తి గ్రామాల్లోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతాలను గురువారం పోలీసు, రెవెన్యూ అధికారులు సందర్శించి ఇసుక డంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై, ఆర్ఐ మాట్లాడారు. సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే దిశగా రహదారుల్లో కందకాలు తీయడం, చెక్ పోస్టు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరంతరం నిఘా ఉంటుందన్నారు. పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తున్నామని వివరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



నిందితులతో సీఐ, పోలీసులు

ఆత్మకూరు : అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు సీఐ సంతోశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. ఆత్మకూరు సమీపంలోని దర్గా వద్ద గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆత్మకూరు నుంచి ములుగు రోడ్డు వైపు వెళ్తున్న లారీని, ఎస్కార్ట్‌గా వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేసినట్లు తెలిపారు. దీంతో లారీలో ఇసుక రవాణా జరుగున్నట్లు గుర్తించామన్నారు. దానికి సంబంధించిన ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. లారీ డ్రైవర్ వేల్పుల సంతోశాన్ని ఆరా తీయగా పరకాల వాగు నుంచి ఇసుకను దొంగిలించి గుట్టుచప్పుడు కాకుండా ఆత్మకూరు నుంచి దుగ్గొండి మీదుగా గీసుగొండకు తరలిస్తున్నట్లు తెలిపారు. లారీలలో రూ.33,600 విలువచేసే 28 టన్నుల ఇసుక ఉందని సీఐ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న లారీని, సంబంధించిన కారును సీజ్ చేసినట్లు చెప్పారు. అలాగే లారీ డ్రైవర్ వేల్పుల సంతోశం, కారు డ్రైవర్ పోలవేణి రమేశ్, లారీ ఓనర్ శ్రీనివాసరావు అలాగే కారులో ప్రయాణిస్తున్న లింగారావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. సీఐ వెంట ఎస్సై తిరుపతి, సిబ్బంది ఉన్నారు.